


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 29 అక్టోబర్ 2025

పేజీలు 8




# తుఫాన్‌పై చమర్తి పర్యవేక్షణ

2లో..

◆ గంట గంటకు పరిస్థితి సమీక్ష,,

◆ చెరువులు, కుంటలు ,వాగుల పరిశీలన

◆ ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటాం

◆ రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు




# సుండుపల్లెలో గ్రూప్ వార్

## ఒకరిపై ఒకరి ఆరోపణలు

* బంధువుల భూతగాదాల్లోకి దూరిన నాయకులు,,

* ఒకరి చిట్టా ఒకరి విప్పేందుకు వేదిక అవుతున్న సోషల్ మీడియా,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గంలో అన్ని మండలాలు ఒక వ్యక్తి అయితే సుండుపల్లి మండలం తీరు మరోఎత్తు. రాయచోటికి ఆనుకొని ఉండడం, నిత్యం గ్రూపు వార్‌తో వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలుగు తమ్ముళ్ల గ్రూప్ తగాదాలు రోజురోజుకీ అధికమవుతున్నాయి. గతంలో జరిగిన సంఘటనలో ఒక వ్యక్తి అయితే మంగళవారం ఒక భూ తగాదాలో తెలుగుదేశం నాయకుల ప్రమేయం ఉందని ఒక వ్యక్తి ఆరోపణలు చేయడం, ఆ ఆరోపణలు చేయించడం వెనక మరో తెలుగుదేశం నాయకులు ఉన్నారని యువతని వారు ఆరోపణలు చేయడం చూస్తుంటే ఒకరిపై ఒకరు ఎత్తుకు పై ఎత్తేసుకుంటూ ఎక్కడ ఛాన్స్ దొరుకుతుందా అని కాచుకొని కూర్చున్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో ఒక్క సుండుపల్లి మండలం తప్ప మిగిలిన అన్ని మండలాలలో మండల టిడిపి అధ్యక్షులు ఎంపికలు ఇతర కమిటీలు పూర్తయ్యాయి. మిగతా 2లో




# శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

* వెలిగల్లు జలాశయం నుంచి ఆరు మండలాలకు త్రాగునీరు

* జలజీవన్ పథకం ద్వారా 400 కోట్లతో 700 పల్లెలకులకు పైబడి పల్లెలకు మంచి నీటి సౌకర్యం



2లో..

* తుఫాన్ వల్ల నష్టం జరగకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నది. గోరం చెరువులో 100 కుటుంబాలు టిడిపిలో చేరిక.


* మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# చిన్న లోన్... పెద్ద బాధ!

-లోన్ల నరకం, జీవితాలు వదలొద్దు

-పెద్ద వడ్డీ - చిన్న కుటుంబాలను చీలుస్తోంది

-ప్రజల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి




**వీరబల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంతోపాటు, అన్నమయ్య జిల్లాలోని వివిధ నియోజకవర్గాలు వివిధ మండలాలలో అలాగే వివిధ గ్రామాలలో ప్రైవేట్ మైక్రో ఫైనాన్స్ సంస్థలు, అనుమతులు లేని ఆన్లైన్ లోన్ యాప్స్ పేద ప్రజల జీవితాలను నరకంగా మార్చాయి. చిన్న అవసరానికి తీసుకున్న రుణాలు అధిక వడ్డీతో పెరిగి కుటుంబాలను పిండేస్తున్నాయి. “పెద్ద వడ్డీ చిన్న కుటుంబాలను చీలుస్తోంది” అనేది ప్రతి గ్రామంలో సాక్ష్యంగా కనిపిస్తుంది. చిన్న లోన్ తీసుకోవడం వల్ల “చిన్న లోన్ పెద్ద బాధ” అనే దారుణ పరిస్థితి ఏర్పడింది. రుణాలను చెల్లించలేక పడ్డ ఆవేదన, గొడవలు, మానసిక ఒత్తిడి, ఆత్మహత్యా ప్రయత్నాలు సామాజికంగా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. చిన్న కుటుంబాలు రోడ్డుపై విలవిలాడే క్షణాలు ప్రజల బాధను హృదయానికి హత్తే దృశ్యంగా మారాయి. ప్రజల జీవితాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. సంబంధిత అధికారులు తక్షణమే అనుమతులు లేని మైక్రో ఫైనాన్స్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి, ఆన్లైన్ లోన్ యాప్స్పై కఠిన పర్యవేక్షణ అమలు చేయాలి, పేద ప్రజలకు సబ్సిడీ రుణాలు, తక్కువ వడ్డీ రుణ పథకాలు అందించాలి, ఆర్థిక చైతన్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. ఇలా చర్యలు తీసుకుంటే మాత్రమే ప్రజల ప్రాణాలను కాపాడి, కుటుంబాలను కూల్పునుండి రక్షించవచ్చు.



## పండుగ వాతావరణంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి జన్మదిన వేడుకలు

**- పెద్దఎత్తున హాజరైన టిడిపి నాయకులు, అభిమానులు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం అన్నమయ్య సర్కిల్ నందుగల దొమ్మలపాటి ఎస్టేటులో పండుగ వాతావరణంలో జరిగాయి.ఈ వేడుకలకు టిడిపి నాయకులు,కూటమి నాయకులు,ఆయన అభిమానులు హాజరై కేక్ కట్ చేసి పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి విశేషమైన సేవలు అందించారన్నారు.కష్ట కాలంలో పార్టీకి,నాయకులు,కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. పదవి ఉన్నా,లేకున్నా పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబు అంటే ఆయనకు అమితమైన అభిమానమన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రముఖులు,రాష్ట్రస్థాయి నాయకులతో సంబంధాలు కలిగిన,ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపిలో బలమైన నేతగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.ఆయన పుట్టిన రోజు వేడుకలకు కూటమి నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో సందడి వాతావరణం నెలకొంది.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న దొమ్మలపాటి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం కార్యకర్తలు,ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునః ప్రారంభించాలి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాయచోటి కలెక్టర్ ఆఫీస్ దగ్గర మంగళవారం జరిగిన జరుగు ధర్నాకు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదరాజు గంగాధర్ మంగిరి సాంబశివ భవన నిర్మాణ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీం భాష గాలి చంద్ర హాజరైనారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల పెండింగ్‌లో ఉన్న క్లైములకు తక్షణమే నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి స్పష్టమైన ప్రకటన చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.గత వైసిపి ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కార్మికుల కోసం ఏర్పాటైన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ 2019లో జీఓ నెం.1214 జారీ చేయడం వల్లే వేలాది క్లైమ్ లు పెండింగ్‌లోకి వెళ్లాయని వారు అన్నారు. అయితే అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కూడా 18 నెలలు గడిచినా ఈ సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సెస్ రూపంలో వందల కోట్ల రూపాయలు లేబర్ డిపార్ట్మెంట్‌కి చేరుతున్నప్పటికీ, ఆ నిధులు కార్మికుల సంక్షేమానికి వినియోగించకపోవడం ఆందోళనకరమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 46 వేలకుపైగా పెండింగ్ క్లెయిమ్లు వెంటనే క్లియర్ చేయాలని, లేనిపక్షంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసాలను ముట్టడించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.వైసిపి పాలనలో కార్మికులు ఎన్నో వేధింపులకు గురయ్యారని, ఎన్నికల ముందు కూటమి నాయకులు కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, మేనిఫెస్టోలో కూడా పొందుపరిచిన విషయాన్ని వారు గుర్తు చేశారు. భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కలిపి 50 లక్షల కుటుంబాలు ఆశతో కూటమికి మద్దతు ఇచ్చారని, కానీ ఇప్పటివరకు హామీలు నెరవేర్చకపోవడం వల్ల తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు.ఇప్పటికే వేలాది కార్మికులు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు పోస్టుకార్డులు రాసి వినతులు పంపారని, అలాగే కార్మికశాఖ మంత్రి, వెల్ఫేర్ బోర్డు చైర్మన్, లేబర్ కమిషనర్‌లను కూడా ప్రత్యక్షంగా కలిసి విన్నవించామని వారు తెలిపారు. అయినప్పటికీ పరిష్కారం లేకపోవడంతో, త్వరలో భవన నిర్మాణ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టక తప్పదని హెచ్చరించారు. గతంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డుకు కోటి రూపాయలు కేటాయిస్తామని చెప్పారని, కానీ అధికారంలోకి వచ్చాక దాని వూసే లేదన్నారు. క్లైమ్లకు నిధులు మంజూరు చేస్తామని ధాంబికాలు పలికారని వారు ఏద్దావా చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా కమిటీ నాయకులు నరసింహులు వేణుగోపాల్ రెడ్డి భవన నిర్మాణ సంఘం నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికిప్రత్యేక చర్యలు





**గాలివీడు,మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రవాణా, క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండలంలోని గూరాన్ చెరువు పంచాయతీలో పర్యటించి వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడు. అనంతరం మాజీ ఎంపీటీసీ దాసరి చిన్న రెడ్డి హౌస్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తీవ్ర మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారనిఈ సమస్యను పరిష్కరించడానికి చాలా గ్రామాలలో ఇప్పటికే మంచినీటి బోర్లు వేయించామని ఆయన పేర్కొన్నారు. కానీ ఇంకా చాలా గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కావున మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు వెలిగల్లు జలాశయం నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం, రాయచోటి రూరల్ మండలాలలోని 700 పైబడి పల్లెలకు జల్ జీవన్ పథకం కింద 400కోట్లతో పైపులైన్ల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. 270 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మణాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా 30 కోట్లతో వివిధ గ్రామాలలో మంచినీటి బోర్లను వేశామని తెలిపారు. గాలివీడు మండలంలోని అన్ని పల్లెలకు మొదటి ప్రాధాన్యత కింద మంచినీటి సౌకర్యం కల్పిస్తామని అనంతరం ఇతర మండలాలకు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక భూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని వీటిని పరిశించడానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రస్తుతం తుఫాన్ వల్ల ఎక్కువ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషివల్ల రాష్ట్రానికి అనేకరకాలైన కంపెనీలు, పెట్టుబడులు వస్తున్నాయని వీటివల్ల ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతున్నదని అందులో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం స్త్రీశక్తి పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, వంటి హామీలను అమలు చేయడం జరిగిందని ఈ పథకాలవల్ల ప్రజలుకు ఎంతో మేలు జరుగుతున్నదని పేర్కొన్నారు. మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి సర్పంచ్ పార్థసారథి రెడ్డి ,మాజీ సర్పంచలు మహమ్మద్ రియాజ్, శ్రీనివాసరాజు, ఫరీద్బాష జగన్నాథరెడ్డి, మాజీ వర్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు రామ్మోహన్ నాయుడు, కాసిరెడ్డి శివారెడ్డి, శ్రీకాంత్, రెడ్డి ప్రసాద్ రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి సమక్షంలో వైసీపీ నుంచి 100 కుటుంబాలు టిడిపిలో చేరిక**

గోరాన్ చెరువు మాజీ సర్పంచ్ దాసరి నాగిరెడ్డి మాజీ ఎంపిటిసి చిన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి చేరాయి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోని ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదేనని కార్యకర్తలతోపాటు, కొత్తగా చేరుతున్న కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పిస్తాననిఆయన భరోసా ఇచ్చారు.

## తుఫానుపై చమర్తి పర్యవేక్షణ

**రాజంపేట,మేజర్ న్యూస్:** తుఫాన్ సమయంలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని,ఇప్పటికే అధికారులతో పాటు కూటమి నాయకులు కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.మంగళవారం రాజంపేట నియోజకవర్గ పరిధిలోని పలు చెరువులను,కుంటలను,వాగులు, వంకలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ప్రభుత్వ అధికారులు,ఇటు టిడిపి నాయకులు ఏ పరిస్థితిని ఎదుర్కోవడానికి అయినా సిద్ధంగా ఉన్నారని,చెయ్యేరు నది పలు చెరువులను పొంగిపొర్లుతున్న వాగులు వంకలను పరిశీలించిన ఆయన తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రాజంపేట మండలంలో అలుగుపారుతున్న మందపల్లి పెద్దచెరువును పరిశీలించారు.నీటి ప్రవాహ సమయంలో ఎవరు నీటిలోకి దిగవద్దని,నదీ పరివాహక ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని,రాజంపేట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించి వర్షం కురుస్తున్న సమయంలో బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.పులపుత్తూరు శివాలయం నందు చెయ్యేరు నది ఉధృతిని పరిశీలించారు. కూటమి ప్రభుత్వ నాయకులు కూడా అందుబాటులో ఉంటూ ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని, వర్షంలో పశువుల కాపరులు పలు జాగ్రత్తలు పాటించి జాగ్రత్తగా ఉండాలని,24 గంటలు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.



## సుండుపల్లిలో గ్రూప్ వార్,,

**(మొదటి పేజీ తరువాయి)**అయితే ఒక్క సుండుపల్లి మండలంలో మాత్రమే ముగ్గురు వ్యక్తులు మండల అధ్యక్ష పదవిని ఆశిస్తూ ఉండడంతో ఎవరికి ఛాన్స్ దొరికితే వారు అవతరి వారి తప్పులను ఎత్తి చూపేందుకు ప్రతి సంఘటనను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. మంగళవారం జరిగిన సంఘటనలో తెలుగుదేశం నాయకుల పై ఆరోపణ చేసిన వ్యక్తికి అతని సమీప బంధువుకి భూ తగాదా విషయంలో ఫిబ్రవరిలోనే పోలీస్ అధికారుల సమక్షంలో మాట్లాడి రెవెన్యూ అధికారుల కు నిర్ణయం అప్పగించారు. అయితే సదరు వ్యక్తి తన భూమిని తమ సమీప బంధువు తనకు కాకుండా చేస్తున్నాడని, అందుకు కొందరు తెలుగుదేశం నాయకులు సహకరిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఇందుకు కౌంటర్ గా అవతల వ్యక్తి ద్వారా జరిగిన విషయాన్ని బయటపెట్టి ఈ సంఘటన వెనక తెలుగు దేశానికి చెందిన మరికొందరు నాయకులు స్వార్థంతో ఇలా వ్యవహరిస్తున్నారని యువతల టిడిపి నాయకులు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేస్తున్నారు. మొత్తానికి సుండుపల్లి తెలుగు తమ్ముళ్ల గ్రూపు వార్ ప్రతివారం సోషల్ మీడియాలో ఏదో ఒక విషయంలో దర్శనమిస్తూనే ఉంది. మరి ఈ గ్రూపు వార్ వైసీపీకి అనుకూలంగా మార్చేందుకు తప్ప తెలుగుదేశం పార్టీకి మాత్రం ఏమాత్రం ఉపయోగపడదని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### ప్రతిపక్షం ఫుల్ హ్యాపీ

సుండుపల్లిలో తెలుగు తమ్ముళ్ల గ్రూపు వారితో ప్రతిపక్ష నాయకులు ఎటు వంటి కార్యక్రమాలు, ఇబ్బందులు లేకుండా ఫుల్ హ్యాపీ తో తమ్ముళ్ల తగాదాలను ఎంజాయ్ చేస్తున్నారు. అసలు తెలుగు తమ్ముళు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ ఉంటే వైసిపి నాయకులు మాత్రం సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు, ప్రత్యారోపణలను చదువుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. అసలు రాజంపేట నియోజకవర్గంలో అన్ని మండలాలు ప్రశాంతంగా ఎవరి పని వారు చేసుకుంటే సుండుపల్లి మండలంలో మాత్రం అధికారం వచ్చి రెండేళ్లు అవుతున్న మండల స్థాయి అధికారం కోసం నేటికీ మాటల యుద్ధాలు, చేతల యుద్ధాలు, ఆరోపణలతో నిత్యం పార్టీ పరువును మాత్రం బజారున పెడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికైనా తెలుగు తమ్ముళ్ల సమస్యలు ఉంటే కూర్చొని పరిష్కరించుకుంటారో లేక ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ వివాదాలను పెద్దవి చేసి పార్టీ పరువును గంగలో కలుపుతారో వేచి చూడాలి.

## మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆవుల శివరామిరెడ్డి మృతి తీరనిలోటు

**- మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా సంతాపం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి రెడ్డిసంక్షేమ సంఘం న్యాయ సలహాదారులు, మదనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు,మాజీ సీనియర్ న్యాయవాది,మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆవుల శివరామి రెడ్డి అకాల మరణం వారి కుటుంబానికి మదనపల్లి పట్టణ ప్రజలకు తీరనిలోటు మదనపల్లి ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా పేర్కొన్నారు. అనారోగ్యం కారణంగా ఆవుల శివరామిరెడ్డి సోమవారం మృతి చెందారు.ఆయన భౌతికకాయానికి ఎమ్మెల్యే యం.షాజహాన్ బాషా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మదనపల్లి పట్టణ ప్రజలకు మరియు రెడ్డి సంక్షేమ సంఘానికి ఆయన ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.ఆయన న్యాయవాదిగా 51 సంవత్సరాలు సుదీర్ఘకాలం పనిచేస్తూ పేద ప్రజలకు న్యాయం జరిగేవిధంగా ఆయన పనిచేశారని గుర్తుచేశారు.ఆయన అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటని తెలిపారు.ఆవుల శివరామిరెడ్డి భౌతికంగా మన మధ్య లేకున్నా వారు ప్రజలతో గడిపిన క్షణాలు ఎల్లప్పుడూ మన వెంటే ఉంటాయని వారి ఆత్మకు శాంతి చేకూరాలని,అలాగే వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,డైరెక్టర్ సోము,సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రం ఏర్పాటు



**కలికిరి మేజర్ న్యూస్:** తుఫాను బాధితులకు మహల్ జడ్పీ హైస్కూల్లో పునరావాసుకేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో భానుమూర్తి రావు తెలిపారు. మెంత తుఫాను ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లోని ఇండ్లలోకి నీరు వచ్చి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు వారికోసం పునరావసు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మహల్లో ఏర్పాటు చేసిన పునరావాసు కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా బహుదానది ప్రవహిస్తుండడంతో నది ఇరువైపులా ఉండే గ్రామాలు ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా వారికోసం మహల్లో పునరావసు కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రియాజ్ అహ్మద్ పాల్గొన్నారు.

## సరస్వతి పల్లె సింగల్ విండో సీఈవో సస్పెండ్

**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని సరస్వతి పల్లి సహకార పరపతి సంఘం సీఈఓ ను త్రీ మెన్ కమిటీ సస్పెన్షన్ చేసినట్టు సరస్వతి పల్లి సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గాలివీటి సురేంద్ర రెడ్డి తెలియజేశారు. మండలంలోని సరస్వతి పల్లి సహకార పరపతి సంఘంలో సీఈఓ పనిచేస్తున్న వి నాగేశ్వర్ రెడ్డి అవినీతికి. అధికార దుర్వినియోగం. నిధుల దుర్వినియోగం. అక్రమ లావాదేవీలు. సంఘం ఖాతా పుస్తకాల రికార్డులు ట్యాంపరింగ్ కు పాల్పడినట్లు విచారణలో తేలడంతో త్రీ మెన్ కమిటీ పాలకమండలికి సమావేశం నిర్వహించి తీర్మానం చేసి సస్పెన్షన్ సిఫారసు చెయ్యాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

## మొంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పీలేరు మేజర్ న్యూస్:** మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని పీలేరు మండల వ్యవసాయాధికారిణి శ్రీమతి రమాదేవి సూచించారు. పత్తి, వేరుశెనగ, సోయాబీన్, మినుము పంటల రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉన్న పొలాల్లో వెంటనే కాలువల ద్వారా నీటిని బయటకు పంపించాలన్నారు. తడిసిన పంటలపై వ్యాధులు రాకుండా తగిన రసాయనాలు, కీటకనాశకాలు వాడాలని సూచించారు. రాబోయే రోజుల్లో వర్షాలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున విత్తనాలు, ఎరువులు, పరికరాలు సురక్షిత ప్రదేశాల్లో ఉంచి నష్టం జరగకుండా చూడాలని రైతులకు హెచ్చరికలు జారీ చేశారు.



## ప్రైవేటు పాఠశాలలకు అండగా పీలేరు మండల విద్యాశాఖ అధికారులు

**– భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాలను ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**- జిల్లా విద్యాశాఖ అధికారి గారికి ఫోన్ ద్వారా వివిధ పాఠశాలలపై ఫిర్యాదు**

**- ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ**



**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి రాబోయే భారీ వర్షాల కారణంగా జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు మంగళవారం సెలవు ప్రకటించారు.అయితే పీలేరు ప్రాంతంలోని కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా విద్యార్థులను పాఠశాలకు పిలిచి తరగతులు నిర్వహించిన పాఠశాలలపై మరియు వాటికి అండగా నిలుస్తున్న పీలేరు మండల విద్యాశాఖ సిబ్బందిపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయకుండా విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతూ ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తరగతులు నిర్వహించిన పాఠశాలలపై విచారణ జరిపి ఆయా పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు పునరావృతం కాకుండా అన్ని విద్యాసంస్థలకు కఠినమైన హెచ్చరికలు జారీ చేయాలని విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ విషయంలో ఎన్.ఎస్.యూ.ఐ తరఫున జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగినట్లు తెలిపారు. దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖాధికారి గారు నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై తగు చర్యలకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల ప్రాణాలు, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని ఎన్.ఎస్.యూ.ఐ తరపున విజ్ఞప్తి చేశారు.

## సంవత్సరాలు గడుస్తున్నా అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్న రైల్వేఅండర్ బ్రిడ్జి





**రైల్వేకోడూరు మెదక్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం కె-బుడుగుంటపల్లె పంచాయతీ పరిధిలో మరియు చుట్టుపక్కల దాదాపు 30 గ్రామాల పైచిలుకు ప్రజలు రాకపోకలు సాగించడానికి ఎంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో, కొన్ని దశాబ్దాల కళ రైల్వే అండర్ బ్రిడ్జి, కానీ సంవత్సరాలు గడుస్తున్నా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో, అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్న రైల్వే అండర్ బ్రిడ్జిని మనం గమనించవచ్చు. కేంద్ర ప్రభుత్వంలోని మన ప్రియతమ నేత నరేంద్ర మోడీ తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా దేశంలో ఉన్న అన్ని రైల్వే స్టేషన్లు ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్న పరిస్థితుల్లో మన కోడూరు దానికి భిన్నంగా ఉంది, కావున బిజెపి రైల్వే కోడూరు మండల శాఖ తరపున మీము అభ్యర్థించేది ఒక్కటే అధ్వానంగా ఉన్న అండర్ బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసి ఆ 30 గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు సాగించే విధంగా వీలు కల్పించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ కన్వీనర్ తోట శ్రీనివాసులు, కిసాన్ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ వర్మ, వీహెచ్ పి దరిశ వెంకటరెడ్డి, మండల ఆఫీస్ సెక్రటరీ అందరివాడు సుబ్బారావు ఇతరులు పాల్గొన్నారు.

## అలుగుపార్లెందుకు సిద్ధంగా ఉన్న ఎల్లమ్మ రాజు చెరువు

**-నదీ ప్రవాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నవీన్ బాబు**



**చిట్వేలు,మేజర్ న్యూస్:** జిల్లాలో అతి పెద్దదైన రెండవదిగా పిలవబడే ఎల్లమ్మరాజు చెరువు నిండుకుండలా మారింది. అలుగు పొళ్లేందుకు సిద్ధంగా ఉంది. తుఫాను ప్రభావంతో అటు గుండాలకోన ఏరు ఉధృతంగా ప్రవహిస్తుంది. శ్యామకోన ఏరు ఉదృతంగా వస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం, రైల్వే కోడూరు రూలర్ సిఐ వెంకటేశ్వర్లు, చిట్వేలు ఎస్ఐ నవీన్ బాబు, నదీ ప్రవాహ ప్రాంతాలను జల్లెడ పట్టారు. ముందుగా ఎల్లమ్మ రాజు చెరువును పరిశీలించారు. కొత్తపల్లి నుండి రాచపల్లి కి వెళ్లే రహదారి మధ్యలో ఉన్న అలిగేరు వంకను పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల లో నివాసముంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ఆగకుండా కురుస్తున్న వర్షం దృష్టిలో పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గుంజన నదుల ప్రక్కన నివాసాలు ఉంటున్న వారు. రాత్రి సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. చిట్వేలి జిల్లా పరిషత్ హై స్కూల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలు వచ్చి అక్కడ ఉండేలా ఏర్పాట్లు జరిగి ఉన్నాయని తెలియజేశారు. ముందస్తుగా ప్రజలకు తగు సూచనలు అందజేస్తున్నామని ఉన్నత స్థాయి అధికారుల ఆదేశానుసారం మండల వ్యాప్తంగా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, జరగకుండా తక్షణ చర్యలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని వెల్లడించారు. ఎలాంటి సంఘటనలు తలతిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారు ప్రజల నుకోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బెంగళూరులో ఘనంగా 13 ఇంటర్నేషనల్ కటా సెమినార్



## - పాల్గొన్న మదనపల్లె లీ మార్షల్ ఆర్ట్స్ కోచ్,కరాటే విద్యార్థులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ కేఎస్ కేఎస్ఐ కరాటే కథా సెమినారులో అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని "లీ" మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కరాటే కోచ్ అలాన్ తిలక్,ఇంటర్నేషనల్ కరాటే స్కూల్స్ ఏపీ చీఫ్ ఎస్.మురళి,కే.హారిక,కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.మంగళవారం కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు మహానగరం,రాఘవేంద్ర సర్కిల్, రామమూర్తి నగర్,స్ట్రీమ్ లైన్ బ్యాడ్మింటన్ స్పోర్ట్ ఇండోర్ స్టేడియంలో సెన్సాయ్ విజయాన్ ఆధ్వర్యంలో 13 ఇంటర్నేషనల్ కటా సెమినార్ మరియు పుట్టినరోజు వేడుక అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్,షిహాన్ భరత్ శర్మ,ప్రెసిడెంట్ ఆఫ్ సౌత్ ఏషియా కరాటే ఫెడరేషన్ (ఎస్ఏకేఎఫ్),కర్ణాటక కరాటే జనరల్ సెక్రెటరీ భార్గవ్ రెడ్డి తదితరులు విచ్చేశారు.అలాగే ఇండియాకు మొట్టమొదటిసారిగా స్పానిష్ కు చెందిన సాంద్రా సాంచెజ్ మరియు జెసస్ డెల్ మోరల్ స్పానిష్ కరాటే పవర్ జంట,వీరు పోటీ కరాటే ప్రపంచంలో ప్రముఖ జట్టు.సాంచెజ్ కరాటే కటాలో ఒలింపిక్ బంగారు పతక విజేత మరియు ప్రపంచ ఛాంపియన్,మరియు డెల్ మోరల్ ఆమె కోచ్,భర్త ప్రఖ్యాత కటా కోచ్.వారు కలిసి అంతర్జాతీయ సెమినార్లు మరియు క్లినిక్‌లను నిర్వహించడానికి ప్రపంచమంతా పర్యటిస్తారు.క్రీడ యొక్క శారీరక మరియు మానసిక అంశాలపై దృష్టి పెడతారు.జెసస్ డెల్ మోరల్ ప్రస్తుతం ఇతరులకు శిక్షణ మరియు బోధించడానికి ఒక బృందంగా పనిచేస్తు ఇండియాకు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.కరాటేలోని ఒక భాగమైనటువంటి కటాలోని మెలకువలను జెసస్ డెల్ మోరల్,సాంద్రా సాంచెజ్ రెండు రోజులపాటు నేర్పించారు.కరాటే శిక్షణ సెమినార్ ధ్రువపత్రాన్ని అందచేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,అన్నమయ్య (జిల్లా),మదనపల్లెకు చెందిన "లీ" మార్షల్ ఆర్ట్ అకాడమీస్ వ్యవస్థాపకులు కరాటే కోచ్ సోనికంటి మురళి "లీ" మరియు కరాటే విద్యార్థులు ఎస్.పునీత్ కుమార్ లీ,ఎస్.మోహిత్ కుమార్ లీ,మహమ్మద్ అర్బాజ్,కే.హారిక,13 ఇంటర్నేషనల్ కటా సెమినార్‌లో పాల్గొని తమ ప్రతిభని చాటారు.సాంద్రా,డెల్,భరత్ శర్మ,కరాటే కోచ్ మురళిని అభినందిస్తూ మన భారతదేశం నుండి ప్రపంచ కరాటే పోటీలకు వెళ్లే కరాటే విద్యార్థులకు తనవంతు పూర్తి సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తల్లిదండ్రులు ఆడపిల్లలకు యుద్ధ విద్య (కరాటే) చిన్నవయసు నుంచే అందించాలని సూచించారు. ఇండియాలోనే కాకుండా ఇతర ప్రముఖ దేశాలు శ్రీలంక, భూటాన్, ఇండోనేషియాఇతర రాష్ట్రాల కేరళ,కలకత్తా మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ముంబై, చెన్నై, జమ్ము, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 150 మంది కరాటే మాస్టర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.



# నందలూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్, ఎస్పి



**నందలూరు మేజర్ న్యూస్:** రెండు రోజుల గా కురుస్తున్న మొంతా తుఫాన్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాల పర్యటనలో భాగంగా బుధవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ మరియు ఎస్. పి. ధీరజ్ కునుగులి లు రాజంపేట సబ్ కలెక్టర్ భావన , ఎఎస్పీ. మనోజ్ రాంనాథ్ హెగ్డేతో కలసి మండల పర్యటనకు రావడం జరిగింది. మండలం లోని కన్యక చెరువు, చెయ్యరు నదికి వచ్చిన నీటి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ అమరేశ్వరి, ఎంపిడిఓ ప్రసాద్ లకు తగ్గిన సూచనలు ఇవ్వడం జరిగింది. వర్షాల వలన ప్రజలకు ఏటువంటి ఇబ్బందులు జారకుండా , ఎప్పటికపుడు వారికి సూచనలు ఇస్తూ ఉండాలని. అలాగే చెరువులు నిండి ఉన్నందున ఎవరు ఆ ప్రాంతాలకు వెళ్లకుండా చూడాలని, మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలి అన్నారు. ప్రస్తుతం మన జిల్లాకు వర్షాలు తక్కువగా ఉన్న ఎగువ ప్రాంతాల నుండి నీటీ జలాలు ప్రభావం ఉంటుందని దానికి ముందు జాగ్రత్తలు పాటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,సచివాలయంఉద్యోగులు,పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో పవర్ బిఐపై నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) స్కిల్ డెవలప్‌మెంట్ సెల్,స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌తో కలిసి,పవర్ బిఐపై ఆరు రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పవర్ బిఐని ఉపయోగించి డేటా విజువలైజేషన్ మరియు బిజినెస్ అనలిటిక్స్‌లో విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం మరియు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ అండ్ డీన్ డాక్టర్ భానుశ్రీ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఢిల్లీలోని (ఐలిన్) టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ట్రైనర్ అండ్ కన్సల్టెంట్ కుమార్ మయాంక్ ప్రియదర్శి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ బి ఐ సాధనాలు,డేటా మోడలింగ్ మరియు రిపోర్ట్ జనరేషన్‌పై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉదేశ్యమన్నారు. పవర్ బిఐ అనేది మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన శక్తివంతమైన వ్యాపార విశ్లేషణ మరియు డేటా విజువలైజేషన్ సాధనమని, డేటా కనెక్టివిటీ అయిన ఎక్సెల్,ఎస్ క్యూఎల్ సర్వర్,క్లౌడ్ సేవలు మరియు ఏపీఐలతో సహా విస్తృత శ్రేణి డేటా వనరులకు కనెక్ట్ అవుతుందన్నారు. డేటాను సమర్థవంతంగా తయారు చేయడం మరియు మార్చడానికి వినియోగదారులను అనుమతిస్తుందన్నారు. ఇందులో ఇంటరాక్టివ్ విజువలైజేషన్‌లు తద్వార డేటాను సమర్ధవంతంగాప్రదర్శించడానికిచార్ట్‌లు ,గ్రాఫ్‌లు, మ్యాప్‌లుకస్టమ్ విజువల్స్‌ను అందిస్తుందన్నారు. వ్యాపార పనితీరును పర్యవేక్షిం చడానికి రియల్-టైమ్ అప్‌డేట్‌లు డాష్‌బోర్డ్‌లను అందించడమే కాకుండా డాష్‌బోర్డ్‌లు మరియు నివేదికలను సురక్షితంగా పంచుకోవచ్చునన్నారు.ఈ ఆరు రోజులపాటు విద్యార్థులకు ఈ టెక్నాలజీ అవగహన పెంచుతామని,ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ తురై రాజ్,శిరీష అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్



**కురబలకోట మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లాలోని కురబలకోటలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, రూరల్ సర్కిల్ సీఐ సత్య నారాయణ లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసిన వివరాలను మంగళవారం మదనపల్లి రూరల్ సర్కిల్ ఆఫీసులో వెల్లడించారు. నిందితులు మదనపల్లె మంజునాథ కాలనీకి చెందిన మూడే మణికంత నాయక్(19), పోతబోలు గ్రామం, కురవపల్లికి చెందిన మలకుంట్ల గోవిందు(67) లు కురబలకోట రైల్వే బ్రిడ్జికి సమీపం లోని, నాగలరాళ్లవద్దగంజాయివిక్రయిస్తుండగా రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ దిలీప్ కుమార్ లు సిబ్బందితో వెల్లి, నిందితులను పట్టుకొని 2కేజీల గంజాయిని సీజ్ చేశారు. అనంతరం వారిని ముదివేడు పోలీస్ స్టేషన్ కు తరలించి ఎన్డీపీఎస్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు...



# రాష్ట్రంలోని రైతులకు అన్ని విధాల సహాయం చేయడమే మా ధ్యేయం

## సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని రైతులకు అన్ని విధాల సహాయం చేయడమే మా ధ్యేయం అని అరవ శ్రీధర్ అన్నారు. స్త్రీనిధి రుణాల పోస్టర్ను ఆవిష్కరించినఆయన ఆవిష్కరించారు. తల్లికి వందనం అందని లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు. హార్టికల్చర్ రైతులకు అండగా నిలిచిన సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచన మేరకు గ్రామాలకు వ్యవసాయ భూములకు మధ్య కనెక్టింగ్ రోడ్డు మరమ్మత్తులపై నివేదిక అందించవలసిందిగా ఆదేశిచారు. స్థానిక నియోజకవర్గం ఓబులువారిపల్లి మండలంలో మంగళవారం సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, రైల్వే కోడూరుశాసనసభ్యులుఆరవ శ్రీధర్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామాలు , పట్టణాలకు కనెక్టింగ్ రోడ్ల సమస్యలపై ప్రజలు పంచాయతీ శాఖకు సమాచారం అందించినట్లయితే, వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయించే దిశగా చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామని శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ పేర్కొన్నారు. గ్రామాల నుంచి వ్యవసాయ భూములకు కనెక్టింగ్ రోడ్డు పెండింగ్ పనులు ఉన్నచో వాటిని గుర్తించి తెలియజేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే హార్టికల్చర్ కు సంబంధించిన అంశంలో గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అచ్చెన్నాయుడు మామిడి రైతులకు కిలోకు నాలుగు రూపాయలు చొప్పున గిట్టుబాటు ధరగా ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించినట్లు, ఆ సహాయం అందించడం జరిగిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ రెండవ విడత త్వరలోనే ప్రారంభం కాబోతుందని, అలాగే తల్లికి వందనం పథకం అందని అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అరవ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోపలుశాఖ అధికారులు, కూటమి నేతలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన మండల వైద్యాధికారి శరత్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల పరిధి లోని అరవపల్లి జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో గల ఆరోగ్య ఉప కేంద్రం ను మండల వైద్యాధికారి శరత్ కమల్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉప ఆరోగ్య కేంద్రం లో గల మందుల సరఫరా చేసే విధానాన్ని అక్కడ పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి బుధవారం ఈ కేంద్రం నందు 104 సేవలు జరిగే విధానాన్ని పరిశీలించారు. అక్కడకు వచ్చిన కొంతమంది రోగులకు సమస్యల అడిగి వారికి మందులు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మీ సమీపంలో ఉండే ప్రజలకు తగ్గిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాలని ఉప ఆరోగ్య కేంద్రం సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీల్ కుమార్, సి.హెచ్.ఓ. సులోచన, అరిఫ్, ఎ.యన్.ఎం. అమృత, ఆశా తులసి, 104 సిబ్బంది హరి , సువర్ణ లు పాల్గొన్నారు.



# కూలెందుకు సిద్ధంగా ఉన్న హై స్కూల్ ప్రహరీ గోడ



ఇటు మధ్య కురిసిన వానకుకూలిన ప్రహరీ గోడ



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : ఒక నెల క్రితం కురిసిన వర్షాలకు చిట్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ కూలిన మాట తెలిసినదే. పాత గోడపై ఇంకొక గోడ కట్టడంపై మిగిలిన ప్రహరీ గోడ కూడా కూలేందుకు సిద్ధంగా ఉంది. తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్న కారణంగా పూర్తిస్థాయిలో గోడలు తడిచి ముద్దయ్యాయి. పాత చిట్వేలికి వెళ్లే రహదారి పొడవున ఉన్న ప్రహరీ గోడ పూర్తిగా నేరీలు చిలి అందులో నీరు చేరడంతో ప్రహరీ కింద ఏమీ పట్టు లేకపోవడంతో మిగిలిన గోడ కూడా ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. ప్రస్తుతానికి వర్షం కురుస్తున్న విషయం తెలిసిన రెండు మూడు రోజుల తర్వాత అయినా పూర్తి స్థాయిలో ఆ గోడ ప్రమాదకరంగా మారుతుందని ఆ ప్రాంతానికి వెళ్లే ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలల్లోని పిల్లలు అక్కడే ఉన్న బాత్రూంలకు వస్తూ ఉంటారని జాగ్రత్త వహించాలని ఆ ప్రాంతంలో నడిచి వెళ్లే ప్రజలు సూచిస్తున్నారు. ప్రమాద అంచున ప్రహరీ గోడ ఉండడం వలన హైస్కూల్లో చదువుకుంటున్న పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రమాదం తలెత్త కుండ చూడాలని ఆ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు వివరిస్తున్నారు. ఉన్నత స్థాయి అధికారులు చొరవ చూపి నూతన ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడమా ప్రమాదంజరగకుండాచూడడం కూడా ముఖ్యమని ప్రజలుఉన్నతస్థాయి అధికారులను కోరుతు న్నారు. వర్షాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే కూలేందుకు సిద్ధంగా ఉన్న ప్రహరీ గోడ వద్దకు పిల్లలను పోనీకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని స్థానిక ప్రజలు తెలియజేశారు.

# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన పార్లమెంట్ జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు





**రాజంపేట, మేజర్ న్యూస్:**
రాజంపేట చుట్టుపక్కల మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి. రైతులకు, చెయ్యేరు పరివాహక ప్రాంత ప్రజలకు జాగ్రత్తలు సూచిస్తూ, అధికారులు సన్నద్ధతో ఉండి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పార్లమెంట్ జనసేన ఇంచార్జ్ ఏలటూరి శ్రీనివాసులు ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం పట్టణంలో ఉన్న నిరాశ్రయులకు బిస్కెట్లు పాకెట్లు పంపిణీ చేశారు. రాజంపేట పార్లమెంట్ జనసేన శ్రేణులకు లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులుయల్లటూరుశివరామరాజు, షబ్బీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అబూబకర్, విశ్రాంత పోలీస్ అధికారులు కడిమెళ్ళ శ్రీనివాసరాజు, పూల లక్ష్మీ నరసయ్య, బీజేపీ నాయకులు వినోద్ వర్మ, లక్ష్మీపతి, పలుకూరి శంకర్, సారా రాజేష్, మౌలా, పెడకాలపివి, పత్తినారాయణ, గాజుల కులా యప్ప, శంకర్ రాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడు దొమ్మలపాటి రమేష్




– టిడిపి యువనాయకులు ప్రశంసలు

**మదనపల్లె, మేజర్‌న్యూస్** : ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ అని ఆ పార్టీ యువనాయకులు మల్లెం ప్రకాష్ నాయుడు, కాశీ శ్రీరామ్ వాల్మీకి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రభాకర్, సికిందర్ బాషా, పసుపులేటి శ్రీనివాసులు, సిబీఎన్ రెడ్డి శేఖర్ నాయుడు, అశోక్ నాయుడు, బాలు నాయుడు, శివలు ప్రశంసించారు. మంగళవారం దొమ్మలపాటి రమేష్ జన్మదిన వేడుకలు రింగ్ రోడ్డు, అన్నమయ్య సర్కిల్ వద్ద గల దొమ్మలపాటి ఎస్టేట్ నందు అంగ రంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా యువనాయకులందరూకేక్ కట్ చేసి, పూలమాల, శాలువాతో సత్కరించి తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజుశుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కష్టకాలంలో ఉన్న సమయంలోపార్టీబాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకుని ముందుకు నడిపించిన నాయకుడన్నారు. పదవి ఉన్నా, లేకున్నా ప్రజల శ్రేయస్సు, టిడిపి కార్యకర్తల సంక్షేమానికి ఆయన పరితపిస్తుంటారన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి పాటుపడిన అరుదైన నాయకులలో దొమ్మలపాటి రమేష్ ఒకరని కొనియాడారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# క్షేత్రస్థాయిలో వైఎస్సార్సీపీ బలోపేతానికి కృషి చేయండి

నూతన కమిటీలకు నిస్సార్ అహ్మద్ సూచనలు



**మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్** :
అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్సిపి బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధిష్టానం నూతన కమిటీలను ఏర్పాటు చేసి అందులో పలువురికి బాధ్యతలు అప్పగించింది. ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో నియోజక వర్గం సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్‌ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారిని శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లా డుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీలు కృషి చేయాలని సూచిం చారు. రాబోవు రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలని, విభాగాల వారీగా వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వర్తించాలని సూచించారు. 2029 శాసనసభ ఎన్నికల్లో వైఎస ఆర్సిపిని గెలిపించుకొని జగన్మోహన్ రెడ్డి మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా ముందుకుసాగుదామని సూచించారు. వివిధ కమిటీలలో తమకు అవకాశం కల్పించిన పలువురు నిస్సార్ అహ్మదుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్టీ వైకాపాను బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు.

# పంట నష్టానికి ప్రభుత్వం భరోసా : ఏవో స్రవంతి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని బురకాయలు కోట పంచాయితీ గడ్రాజులపల్లిలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయినవేరుశనగ పంటను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, రైతులెవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు పంట కోత సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిరంతర వర్షాలు వల్ల పంట పొలాలు నష్టం జరిగితే ఆర్బికె సిబ్బందిని కాని వ్యవసాయ అధికారి కాని సంప్రదించాలని అన్నారు. పంటను పరిశీలించిన అనంతరం పంటకు నష్టం వివరాలు ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎన్. శ్రీనివాసులు, జి దామోదర్ రాజు వ్యవసాయ శాఖ సిబ్బంది రవీంద్ర, కృష్ణ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



ఎస్సై నరసింహారెడ్డి హెచ్చరిక

**వీరబల్లి, మేజర్‌న్యూస్:**
అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పిలుపునిచ్చారు. మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తుఫాన్ దృష్ట్యా రెవెన్యూ, ఆరోగ్య మరియు పోలీస్ శాఖలు మండలంలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎక్కడైనా చెట్లు కూలడం, విద్యుత్ స్తంభాలు విరగడం, కొండచరియలు జారిపడడం వంటి ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రజలు సురక్షిత గృహాలలోనే ఉండాలి, అవసరమైతే మాత్రమే బయటకు రావాలని సూచించారు. తుఫాన్ సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, బలహీనమైన గోడల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. మండలంలో అంబులెన్స్, చెట్లను తొలగించేందుకు అవసరమైన కట్టర్లు మరియు అత్యవసర సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. “ఈ తుఫానును ప్రజలు తేలికగా తీసుకోవద్దు, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలి” అని ఎస్సై నరసింహారెడ్డి తెలియజేశారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఈసిఈ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం

**రాజంపేట, మేజర్‌న్యూస్** : పంజాబ్ రాష్ట్రంలోని మోహాలిలో ఉన్న చండీగఢ్ ఇంజినీరింగ్ కాలేజ్ – సిజిసి లాండ్రన్ లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో “1వ అంతర్జాతీయ సదస్సు ఆన్ అడ్వాన్స్ సస్టైనబిలిటీ” అక్టోబర్ 19 నుండి 20, 2025 వరకు ఆన్‌లైన్‌ద్వారానిర్వహించబడింది. ఈసదస్సులో అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేట ఈసిఈ విభాగానికి చెందిన విద్యార్థులు నల్లపురెడ్డి గారి హేమలత, దుదేకులఅమితాబి, వెన్నపుసభానుప్రకాష్‌రెడ్డి, మద్దక ధనంజినేయులు “మాస్క్ అవేర్ ఎమోషన్ రికగ్నిషన్ అండ్ డిప్రెషన్ అసెస్‌మెంట్ యూజింగ్ మొబిరీసే–నెట్” అనే పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఈ పత్రానికి ఉత్తమ పత్రం అవార్డు (బెస్ట్ పేపర్ అవార్డు) లభించడం విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలిచింది. ఈ పరిశోధనకు మార్గదర్శకుడిగా డా. షేక్ కరీముల్లాపనిచేశారు. ఈవిజయాన్నిపురస్కరించుకునిఅన్నమాచార్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి , విభాగాధిపతి డా. జె. చిన్నబాబుప్రొఫెసర్ డా. సి. హెచ్. నాగరాజు విద్యార్థులను అభినందించారు.



సూర్య www.suryaa.com

బుధవారం
29 అక్టోబర్ 2025

## ఆర్టీసీ డ్రైవర్ అతివేగంతో భయాందోళనలకు గురైన ప్రయాణికులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మదనపల్లి నుండి బి.కొత్తకోటకు వస్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగం,నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికులు భయాందో ళనలకు గురయ్యారు.ఇందులో ఆపరేషన్ చేసుకున్న ప్రయాణికురాలు, బస్సు లో ఉన్న ప్రయాణికులు మరియు కండక్టర్ చెప్పున్నా,స్పీడ్ బ్రేకర్లను లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను సదరు బస్సు డ్రైవర్ ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బంది పెట్టాడు.ఈ నెల 22వ తేదీ (బుధవారం) బస్ నెంబర్ ఏపీ39 యుఎక్స్ 8686లో ఈ సంఘటన చోటు చేసుకుంది.ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడడం జరిగింది.ఈ విషయంపై ప్రయాణికుడు బి.కొత్తకోట పోకనాటి వీధికి చెందిన కరెంటు మురళి మాట్లాడుతూ డ్రైవరుకి ఎంత చెప్పినా వినకుండా ఆపరేషన్‌చేయించుకున్నపేషెంట్లు ఉన్నారని చెబుతున్నా,కండక్టర్ వారిస్తున్నా ఎవరిమాటలెక్కచేయకుండాఅతివేగంగాస్పీడ్‌బ్రేకర్లను సైతం లెక్కచేయకుండా వచ్చాడని,ఆ డ్రైవర్ ఆ బస్సు తానే యజమానినని,అంతా నా ఇష్టం,ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని డ్రైవర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తించారని ప్రయాణికుడు కరెంటు మురళి ఆరోపించారు. ఇటువంటి బస్సు డ్రైవర్లను ఆర్టీసీ పక్కన పెట్టాలన్నారు.అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.







## బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బి.సి.బాలాజీ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.గా బి.సి.బాలాజీనియమితులయ్యారు.ఈ మేర కు ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ అయిన విషయం విధితమే.దీంతో సీఐ స్థాయి అధికారిని. ఇటీవల నియమిం చారు.సీఐగా గోపాల్ రెడ్డి ఇటీవల బాధ్య తలు చేపట్టగా, ఎస్ఐగా బి.సి. బాలాజీ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్ల డుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్య తనిస్తా మని,ప్రజలకు నిరంతరం అందుబాటులోఉండివారిసంరక్షణే ధ్యేయంగా పనిచేస్తామ న్నారు. బి.కొత్త కోట పట్టణం కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉండటంవల్ల ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.పొరుగు రాష్ట్రాల అక్రమ రవాణా, నాటుసారా తయారీ, విక్రయాలు,నేరాలపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయికి ఎస్‌వికె స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థి ఎంపిక

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరుకు చెందిన ఎస్‌వికె స్పోర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థి ఈ నెల 26.27 వ తేదీ కోడూరు సి ఎస్ ఆర్ కళ్యాణ్ మండలం నందు జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 రాష్ట్రా స్థాయి పోటీలు నిర్వహించారు. ఇందులో అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ఎస్.వి.కె స్పోర్ట్స్ అకాడమీకి చెందిన బి హారిక 68 విభాగంలో బంగారు పథకము సాధించింది . అలాగే సి. మేఘన వెండి పథకము, పి జ్యోస్న కాంస్య పతకాన్ని బాలుల విభాగంలో బి. శ్రీనివాసులు కాంస్య పతకం సాధించారు.బంగారు పతకము సాధించిన బి హారిక నవంబర్-నెలలో జమ్మూ కాశ్మీర్‌లో జరగబోమే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కోచ్ శివాజీ తెలిపారు.



# విజిలెన్స్ అవగాహన వారోత్సవ కార్యక్రమం




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి కలెక్టరేట్లో మంగళవారం విజిలెన్స్ అవగాహనవారోత్సవకార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ తన సర్వీసులో ఏసీబీ కేసులో వల్ల పట్టుబడిన అధికారులు మరియు సిబ్బందిని స్వయంగా చూశానని వాళ్ళు ఎన్నోఇబ్బందులుఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నూతనంగా విధులలో చేరుతున్న అధికారులు మరియు సిబ్బంది చట్టానికి లోబడి విధులు నిర్వ హించాలని అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కడప రేంజ్ ఎసిబి ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ అవినీతిరహిత సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లుగా పేర్కొన్నారు. ఈనెల 27 నుండి నవంబర్ రెండవ తారీకు వరకు వారోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పేర్కొన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఏర్పడిన తర్వాత రాష్ట్రాలలో అవినీతి నిరోధక కార్యాల యాలుఏర్పాటుచేశారనిఈ కార్యాలయాలు అవినీతి నిరోధకచట్టాన్నిఅమలు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. చట్టపరంగా వచ్చే ఆదాయం మినహా ఎటువంటి నగదు, బహుమతులు వంటివి తీసుకుంటే చట్టపరంగా లంచం తీసుకున్నట్లు అవు తుంది అన్నారు. ఈ చట్టం ప్రకారం 95 శాతం కేసులలో శిక్ష పడడం జరిగిందని అధికారుల స్థాయి నుండి నాలుగవతరగతిస్థాయి ఉద్యోగుల వరకు అందరూ చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ఏసీబీ కేసులో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని వాటన్నిటి నుండి బయట పడడానికి కనీసం 15 సంవత్సరాల పైన సమయం పడుతుందని కాబట్టి ఉద్యోగులందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాల న్నారు.అవినీతికేసులపైఫిర్యాదుచేసేందుకు 1064, 9440446191 నెంబర్లను సంప్రదించ వచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, పాల్గొన్నారు.



# వీధి కుక్కల బెడద తీరేది ఎప్పుడో...?

చిన్నా, పెద్ద తేడా లేకుండా గాయపరుస్తున్న వీధి కుక్కలు - రోడ్ల మీదకు రావాలి అంటే భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద అధికమైంది.కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా,పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు.దీంతో రోడ్లమీద రావాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు. ములకలచెరువుతో పాటు ఆయా గ్రామాల్లో వీధి కుక్కల సంతతి రోజురోజుకూ అధికమవుతోంది. కుక్కలనుచంపకుండావాటి సంతతిని పెరగకుండా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని సైతం ఎక్కడా అమలు చేసిన దాఖలాలు లేవు.మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పదుల సంఖ్యలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందిన సందర్భాలున్నాయి. ఇందులో ఎక్కువగా చిన్నారులే ఉన్నారు.నెలలో కనీసం 40 నుండి 50మంది చొప్పున ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులుచికిత్సతీసుకుంటున్నా వాటి నియంత్రణ కు మాత్రం చర్యలు కరువయ్యాయి.కుక్కల భయానికి ఇంటి నుండి చిన్నారులను బయటకు పంపలేక, కర్ర సహాయంతో తప్ప బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు పేర్కొంటున్నారు.ఆరు బయటకు ఆడుకోవడానికి వచ్చిన చిన్నారులను, దుకాణాలకు తినుబండరాల కోసం వెళ్తున్న వారిని ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారిని, రాత్రి వేళల్లో నడుచుకుంటూ వెళ్తున్న వారిని, గాయపరుస్తున్నాయి.మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై వందల సంఖ్యలో కుక్కలు రోడ్డుపైఉంటూస్వైరవిహారంచేస్తూ ద్విచక్ర వాహనా లకు అడ్డు రావడంతో వారు పడి ఎంతోమంది క్షతగాత్రులు అవుతున్నారు. ఇప్పటికైనా పశుసం వర్ధకశాఖ గ్రామ పంచాయతీ అధికారులు సమన్వ యంతో కుక్కల బెడదపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఉప విద్యాశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధరం



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులో ఉప విద్యాశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలనిరాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధరం పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రివర్గ బృందంతో క్యాబినెట్ లో నూతనగా ఆరు జిల్లాలు, రెవెన్యూ డివిజన్ లు చర్చించి ఆమోద ముద్రవేయనున్న నేపథ్యంలో మదనపల్లి జిల్లా ఏర్పాటుయితే పీలేరులో ఉప విద్యాశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం నాయకులు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, విద్య ఉన్నత అధికారులకు తెలుపుతున్నామని అన్నారు. పీలేరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే ఉప విద్యశాఖకార్యాలయాన్నిఏర్పాటు చేస్తే విద్యార్థిరుద్ది తో పాటు ఉపాధ్యాయులకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తాము భావిస్తున్నట్లు తెలిపారు. పీలేరులోనిచాలా మండలాలు లో పనిచేయు చున్న ఉపాధ్యాయులు అందరూ పీలేరులో నివాసం ఉంటున్నారని అదే విధంగాఉన్నత పాఠశాలల్లో పీలేరు నియోజకవర్గం పుంగనూరు నియోజ కవర్గంలో ఉన్నాయని కాబట్టి ఉప విద్యా శాఖ కార్యాలయం ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగంగా ఉంటుందని రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధర్ మరియు అన్నమయ్య జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం ఆర్థిక కార్యదర్శి వైవి రమణ తెలిపారు పీలేరులో ఉప విద్యాశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఉన్నత పాఠశాలలో బోలోపేతం చేయడానికిచాలాఉపయోగపడుతుందని పర్యవేక్షణ కూడా చక్కగా ఉంటుందని విద్యాభివృద్ధికి ఈ ఉప విద్యాశాఖ అధికారి పాటు పడతారని తద్వారా పీలేరులో ఉపవిద్యశాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం చాలా ఉపయోగకరమని తెలిపారు అదేవిధంగా మదనపల్లి జిల్లా ఏర్పాటు అయితే అన్ని ప్రాంతాల కంటే ఎక్కువగా పీలేరు ఉప విద్యాశాఖ కార్యాలయం ఏర్పాటుకు అనువైన ప్రదేశం అని రాష్ట్ర ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ తాటిపర్తి గంగాధర్ తెలి పారు ఉపవిద్యాశాఖ కార్యాలయం ఏర్పాటు చేయ డానికి పీలేరు డివిజన్ ప్రధానోపాధ్యా యులు డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి సురేంద్ర రెడ్డప్ప తదితరుల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కురవంక సచివాలయంలో నూతన ఆధార్ సెంటర్ ఏర్పాటు



– అట్టహాసంగా ప్రారంభించిన సర్పంచ్ పసుపులేటి చలపతి

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కురవంక గ్రామ ప్రజల సౌలభ్యం కోసం పంచాయతీలో ఆధార్ కేంద్రం లేకపోవడం వల్ల ప్రజలు పడు తున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,సర్పంచ్ పసుపులేటి చలపతి కురవంక సచివాలయంలో మంగళవారంనూతనఆధార్ కేంద్రాన్ని లాంఛ నంగా ప్రారంభించారు.ఆధార్ కేంద్రం లేక,ఆధార్ సేవలు (కొత్త ఆధార్, అప్‌డేట్స్) కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తుండడంతో ముఖ్యంగా వృద్ధులు,కూలీలు ఎంతో సమయాన్ని,డబ్బును వృధా చేసుకుం టున్నారని సర్పంచ్ చలపతి తెలిపారు.గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరి ష్కరించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించి నట్లు ఆయన ప్రకటించారు.కురవంక ప్రజల కష్టాలు నాకు తెలుసునని,ఆధార్ లేక ఎన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతున్నాయో,ఆధార్ అప్‌డేట్ కోసంఊర్లు తిరుగుతూ ఎంత బాధ పడు తున్నారో నేను దగ్గరుండి చూశానన్నారు.ఇకపై పంచాయతీ ప్రజలు ఎవ్వరూ ఇబ్బంది పడకూ డదనే ఉద్దేశ్యంతో ఈ కొత్త ఆధార్ కేంద్రాన్ని సచివాలయంలోనే ప్రారంభించడం జరిగిం దన్నారు.ఇక నుంచి,అన్ని ఆధార్ సేవలు ఇక్కడే అందుబాటులో ఉంటాయనిపేర్కొన్నారు.ఈకేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు.ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యమన్నారు.ఈ ఆధార్ కేంద్రం ఏర్పాటుతో కురవంక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# చిట్వేల్ పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన అధికార బృందం





**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం వలన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మంగళవారం, మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని మండల రెవెన్యూ అధికారులు,మండలవిద్యాశాఖఅధికారులు పరిశీలించడం జరిగింది.మండల తాహసిల్దార్ స్పందన రెడ్డి ,వారి సిబ్బందితో కలిసి పురావస కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల గురించి సమీక్షించడం జరిగింది.అలాగే ముందు జాగ్రత్తగా చిట్వేల్ ఆరోగ్యశాఖ ఉద్యోగులైనా హెల్త్ సూపర్వైజర్ ఇస్మాయిల్ మరియు వారి సిబ్బంది సాధారణంగా వచ్చే వివిధ ఆరోగ్య సమస్యలకు అవసరమయ్యే మందులతో హాజరు కావడం జరిగింది. అలాగే మండల విద్యాశాఖ అధికారులు ఖాజా హుస్సేన్ , ఈశ్వరయ్యలుఏర్పాట్లనుపరిశీ లించడం జరిగింది. అలాగే పునరావాస కేంద్రాల లో ఏర్పాటు చేసిన మంచినీటిని అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటకృష్ణ వారి బృందంతో కలిసి పరీక్ష చేయడం జరిగింది. తుఫాన్ ప్రభావం ఎక్కు వగా ఉన్నందున ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితులలో సంబంధిత కంట్రోల్ రూమ్ అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఎన్సిసి అధికారిపసుపుల రాజశేఖర్, ఉపాధ్యాయులు హరి నాథ్, చెన్నయ్య ,కాలేశా,సుహాసిని,సతీష్, ప్రసన్న ,కిరణ్ మొదలగు ఉపాధ్యాయులు విద్యాశాఖ,రెవెన్యూ , సచివాలయ సిబ్బంది,ఆరోగ్యశాఖసిబ్బందిపాల్గొనడం జరిగింది.

# కూలెందుకు సిద్ధంగా ఉన్న చెట్టును పరిశీలించిన అధికారులు

అధికారులను అలెర్ట్ చేస్తున్న తాహసిల్దార్

**చిట్వేలు,మేజర్‌న్యూస్ :** కురుస్తున్న వర్షా ప్రభావం వలన ఎక్కడైనా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, కలగకుండా చూడాలని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో గట్టి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు మండలంలోని మండల స్థాయి అధికారులు అందరూ అలర్ట్ అయ్యారు. మంగళవారం, కురుస్తున్న వర్షాలు ఒకపక్క ఎక్కడ ఎలాంటి విపత్తు జరగకుండా చూస్తున్న తరుణంలో చిట్వేలి పాత బస్టాండులోని సత్యం ఫ్యాన్సీ స్టోర్, ముందు భాగాన ఉన్న ఓ చెట్టు ఒరిగి గోడలను సైతం మెల్లగక్కుని ఒరిగిన దృశ్యాన్ని ఆర్ అండ్ బి అధికారులు విద్యుత్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు, పరిశీలించారు. చెట్టును తొలగించేందుకు సిద్ధమైన ఆర్ అండ్ బి ఏ ఈ, క్రై న్ , పరికరం లేక ఇబ్బందులు పడ్డారు. బుధవారం, ఉదయాన్నే ఆ చెట్టును తొలగించేందుకు ఆర్ అండ్ బి అధికారులు సిద్ధమయ్యారు. రాత్రికి గాలి తోలకుండా ఉంటే ప్రమాదం ఉండకపోవచ్చు ఈదురు గాలులు తోలితే ప్రమాదం జరగవచ్చు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వచ్చే పోయే ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. సమస్యకు పరిష్కారం కోసం కృషి చేసేలా చిట్వేలి తాసిల్దార్ స్పందన రెడ్డి, మండల వ్యాప్తంగా ఉన్న వాగులు వంకలు, చెరువులపై కాక లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు నివసిస్తున్న ప్రదేశాలను సందర్శించి అందర్నీ అలర్ట్ చేశారు. భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఆయా కార్యాలయాలలో అధికారులు అలర్ట్ అయ్యారు.



# వైసిపి అంగన్వాడీ విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా అమ్మాజాన్

– సన్మానించి,శుభాకాంక్షలు తెలిపిన నిస్సార్ అహ్మద్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి అంగన్వాడీ విభాగం అన్నమయ్య జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా మదనపల్లి పట్టణానికి చెందిన అమ్మాజాన్ నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని వైఎస్సాఆర్సీపీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జి నిస్సార్ అహ్మద్ ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అమ్మాజాన్ మాట్లాడుతూ వైసిపి అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన చేశారన్నారు.నవరత్నాలు సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి మేలు చేశారన్నారు.జగనన్న అంటే తనకు అంతులేని అభిమానమన్నారు.మాజీ ముఖ్యమంత్రి సూచనల మేరకు పనిచేసి అంగన్వాడీ విభాగాన్ని బలోపేతం చేస్తానని,తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.తనకు ఈ పదవిని అప్పగించిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,వైకాపా స్టేట్ ఈసీ మెంబర్ షమీం అస్లాంలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు.ఇందులో భాగంగా నిస్సార్ అహ్మదుకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాగమణి,శ్యామల,షమా తదితరులు పాల్గొన్నారు.



# కువైట్ నుండి స్వదేశానికి నాగమణి

మదనపల్లి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఎన్నారై టిడిపి





**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ప్రవాస భారతీయులు కువైట్‌లో పడు తున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఇటీవల భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషా మరియు ఎన్నారై టీడీపీ నాయకులు కంచన రెడ్డిశేఖర్,రాశీదా కువైట్‌లోని భారత రాయబారి అయిన సంజయ్ నీ కలసిన సందర్భంలో ప్రవాస భారతీయ మహిళ నాగమణి గత కొంత కాలంగా హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఆమె ను త్వరగా కోలుకొన్న తర్వాత ఆమె ను హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ చేసి (ఇండియా)వాళ్ల సొంత గ్రామానికి తరలించమని కోరారు. తదనంతరం ఆమె ను మంగళవారం ఆమెను స్వగ్రామానికి తరలించారు .ఇందుకు భారత రాయబార కార్యాలయానికి మరియు అంబాసిడర్ అయిన సంజయ్‌కి మరియు మదన పల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషా కు ఎన్ఆర్ఐ టిడిపి మరియు బాధితురాలు ధన్యవాదాలు తెలియజేశారు.

# పశు వైద్య సిబ్బంది పశుపోషకులకు అందుబాటులో ఉండాలి

– జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిల్లాయి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ముంత తుఫాన్ దృష్టిలో ఉంచుకొని పశు వైద్య సిబ్బంది పశుపోషకులకు అందుబాటులో ఉండి తమ సేవలను అందించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. కె.గుణశేఖర పిళ్ళై తెలిపారు. మంగళవారం మండలంలోని మోటకట్ల పశు వైద్య శాల ను ఆకస్మికతనికి నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం గురిగింజ కుంట గ్రామం ఎర్రకకాల్వ వాండ్ల పల్లి పర్యటించి తుఫాను నేపథ్యంలో పశు పోషకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు .మేతకు పశువులను గొర్రెలను మేకలను తోలుక వెళ్లి వాగులు వంకలు ప్రవహిస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. ముంతా తుఫాన్ అధిక ప్రభావం ఉన్నందున పాత మిద్దెలలో కొట్టాలలో నివాసం ఉండకుండా పశువులను అందులో ఉంచకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏదైనా సమస్య వచ్చిన వెంటనే కంట్రోల్ రూమ్ కి సమాచారాన్ని చేరవేయాలని సూచించారు.



# మొంథా తుఫాన్ సిద్ధతపై అధికారుల పరిశీలన

**కేవీ పల్లి మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా జెర్రీ కోన నది వద్ద సిద్ధత చర్యలను రాయచోటి ఆర్డీఓ, కేవీ పల్లి తహసీల్దార్, కలకడ తహసీల్దార్‌లు సంయుక్తంగా తువ్వపల్లి గ్రామంలో పరిశీలించారు. అధికారులు నది నీటి ప్రవాహాన్ని పరిశీలించి, తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను పర్యవేక్షించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విభాగాల మధ్య సమన్వయం కొనసాగించాలని సూచించారు.



# పల్లంపాడు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాజంపేట మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లాలో "మొంథా" తుఫాను ప్రభావంతో భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాజంపేట మండలం లోని పల్లంపాడు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, రాజంపేట సబ్ కలెక్టర్ భావన, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే తో కలసిమంగళవారంపరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపల్లంపాడు గ్రామ ప్రజలు ఏరు దాటుకొని ఊరిలోకి ఎటువంటి పరిస్థితి లోనూ ప్రయాణాలు చేయకుండా చూడాలని అలాగే గ్రామం మొత్తం కుటుంబాలకు కావలసిన రేషన్ అందించడం జరుగుతుందని, గ్రామస్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని కూడా ఈ ప్రాంతంలో కేటాయించడం జరిగిందని, మీకు ఎటువంటి ఇబ్బంది తలెత్తిన ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది రెండు బోట్లు ద్వారా సాయం అందించడం జరుగుతుందని, ప్రజలు ఎటువంటి పరిస్థితిలోనూ తెప్పలు ఉపయోగించి ఏరు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు. రాజంపేట సబ్ కలెక్టర్ పల్లంపాడు గ్రామ ప్రజలతో నిత్యం పరిస్థితి తెలుసుకుంటూ.. వారికి కావలసిన సాయాన్ని అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండాలని 24/7 మూడు షిఫ్ట్ లు విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖ వారి తో సమన్వయం చేసుకొని ఎప్పటికీ అప్పుడు



పరిస్థితి నీ సబ్ కలెక్టర్ మరియు పోలీస్ కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలని ఆదేశించారు. గ్రామం లో ప్రజలతో పాటు ఆశ వర్కర్లు, ఏ.ఎన్.ఏం లు మరియు డాక్టర్లు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. పల్లెంపాడు ప్రజలు వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి పరిస్థితి లోనూ వాగును దాటకుండా , గ్రామ స్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ షాక్‌తో వైద్య శాఖ సిబ్బంది హడల్

ఊడుతున్న పెచ్చులు...కారుతున్న నీళ్లు...గోడలకు కరెంట్ ఎర్త్ – కొత్త భవనంలో ఓపి ఏర్పాటు




**చిట్వేలి, మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావంతో భారీగా కురుస్తున్న వర్షాలు ఈ నేపథ్యంలో చిత్వేలి లోనే ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి దయనీయంగా మారింది. సిబ్బంది అక్కడ నిలుచుకోవాలన్న నిలవలేని పరిస్థితి. ప్రతి గదిలోను కారుతున్న వర్షపునీళ్లు ఊడుతున్న పెచ్చులు. గోడలను తగిలితే కరెంటు సప్లై రావడంతో భయప్రాంతలకు గురైన సిబ్బంది. ఏమి చేయాలను అర్థం కాక కొత్త భవనంలోని ఏడి కార్యాలయంలో తాత్కాలికంగా ఓపి, సేవలు నిర్వహించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలన్న భావన అధికారులు తీసుకున్న నిర్ణయం. పాత ఆస్పత్రి భవనం వద్ద కొందరు అక్కడే నిలిచి వైద్యం కోసం వచ్చే ప్రజలకు తాత్కాలికంగా కొత్త భవనంలో ఓపీలు చూస్తున్నా మని చెప్పే పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు ముందే నూతన ఆసుపత్రి ప్రారంభమైయుండే బాగుండే దని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా పాత ఆసుపత్రిలో అడుగుపెట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు పరికరాలు తడిచిపోతున్నాయి. పది పడకల ఆసుపత్రి ఉన్న ఐదు పడకల గది కూడా పైన నుండి పెచ్చులు ఒక వైపు రాలుతుంటే మరోవైపు నీరు కారుతున్నాయి. ఇలాంటి సమయంలో ఎవరైనా గర్భిణీ స్త్రీ వస్తే ఏంటి పరిస్థితిని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోడలు భారీగా తడిచిపోవడంతో లోపల గోడలు తాగితే కరెంటు ఎర్త్ పాస్ అవుతుంది. సిబ్బంది ఏ పరికరాన్ని తగలాలన్నా భయభ్రాంతులకు గురయ్యారు. ఇక్కడున్న సమస్య ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేశారు ఏమో వారు అందించిన ఆదేశానుసారం తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసుకొని నూతన భవనంలో గదిలో వైద్యం ప్రజలకు అందిస్తున్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు త్వరతగతిన నూతన ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని చిట్వేలి మండల ప్రజలు వేడుకుంటున్నారు.





## టెన్త్ విద్యార్థులకు బాల ఆధార్ కేంద్రం ఏర్పాటు



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని గోపిదిన్నెలో పదవ తరగతి విద్యార్థులుకు ఏర్పాటు చేసిన బాల ఆధార్ కేంద్రాన్ని సచివాల యం లో మంగళవారంతనిఖీనిర్వహించారు.త ద్వారా ఆధార్ ప్రత్యేక నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ త్యాగరాజు, ఎంపీడీవో పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపి దిన్నె తో పాటు తంబళ్లపల్లె, కన్నెమడుగు హైస్కూలలో ఈ బాల ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశామనివిద్యార్థులుతమఅవసరాలనివృత్తికోసంఈకేంద్రాల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.టెన్త్‌విద్యార్థులతోపాటు మిగతా విద్యార్థులు సైతం ఈ బాల ఆధార్‌కేంద్రాలతోఆధార్‌సమస్యలుపరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో మెంథా తుఫాన్‌ప్రభావంతోనిరాశ్రయులకొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలనుమంగళవారంతాసిల్దార్‌ప్రదీప్‌కుమార్, ఎంపీడీవో హరినారాయణ, ఎస్సై నరసింహుడు పరిశీలించారు.స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు బురకాయలకోట హై స్కూల్ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి స్థానికంగా ఉండే నిరాశ్రయులకు అన్ని వసతులు సమకూర్చారు. భారీ వర్షాల హెచ్చరికలనేపథ్యంలోఅధికారయంత్రాంగాన్నిఅందుబాటులో ఉంచి, సిబ్బందినిపూర్తిస్థాయిలోఅప్రమత్తంచేశామనివారుస్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు జయలక్ష్మి, భార్గవి, ప్రత్యేక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్‌గా శివలక్ష్మి నియామకం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్‌గా బి. శివలక్ష్మిని నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమె ప్రస్తుతం వీరబల్లి మండలం పెద్దివీడు రెడ్డివారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. ఏపీఎన్జీసి జిల్లా కోఆర్డినేటర్ గా నియామక ఉత్తర్వులు అందుకున్న అనంతరం ఆమె జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారికి,ఎన్జీసి రాష్ట్ర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పర్యావరణ పరిరక్షణ క్లబ్బులు ఏర్పాటు అయ్యేటట్లు చూసి, పర్యావరణ పరిరక్షణ కు తోడ్పడతానని తెలిపారు. పర్యావరణ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కొరకు ర్యాలీలు నిర్వహించడం, సదస్సులు నిర్వహించడం, వర్క్ షాప్ లు, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించేటట్లు చూసి పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు, సమాజానికి అవగాహన కల్పించేటట్లు చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## ముంపుకు గురైన పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు



**కలికిరి మేజర్ న్యూస్:** ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండలంలోని గుండ్లూరు మరియు ఈతమాను వడ్డిపల్లి గ్రామాలలో జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు తెలియజేసారు.పంటలలో నిలిచి ఉన్న నీటిని తీసివేయాలని, పడిపోయిన వరి పంటలో వరి గింజలు మొలకెత్తకుండా ఉప్పు ద్రావణం 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కోత కోసి కుప్పమీద వున్న ఎండ బెట్టడానికి వీలులేని పరిస్థితుల లో ఒక క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పు , 20 కేజీల పొడి వూక/ ఎండు వరిగడ్డిని కలిపితే వారం రోజుల పాటు ధాన్యం మొలకెత్తినా కూడా చెడిపోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిణి ఎం.మండల హేమలత, నవంత్ బాబు, ఏఈ వో ఇంద్ర, ఆత్మ బి టి ఏం అమృత్ కుమార్ రెడ్డి, రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రమీల, నాగేశ్వర నాయక్, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో దసరా సందడి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :**తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారందసరా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.ఎంపీడీవోపట్నాయక్,ఏవోథామస్‌రాజా, ఎంఈఓత్యాగరాజు, డిప్యూటీ ఎండిఓ ఈశ్వర్ రెడ్డి, ఏపిఎం గంగాధర్, ఏపీఓ అంజనప్ప,సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణనాయక్, టైపిస్ట్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ విజయ్, కార్యదర్శిలు, ఖయ్యూం, నాగేంద్ర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి బి.కొత్తకోట మండల సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.తంబయ్యశెట్టి, జి.రఘు నాథ్, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం.అష్రఫ్ అలీలు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. మంగళవారంపట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన బొం బాయి నగరంలో ఏఐటియుసి ఆవిర్భవించిందని, నాటి నుండి నేటి వరకు కార్మికవర్గ హక్కుల కోసమే కాక,దేశ స్వాతంత్రం కోసం అనేక పోరా టాలుచేసిందని,అసాధారణత్యాగాలు, బలిదానాలు, పోలీస్ దాష్టికాలు,శిక్షలు,మరణ దండలతో ఏఐటీ యూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందని కొనియా డారు.దేశ ప్రజలలో భాగోద్వేగాలను రెచ్చగొట్టి, అనేక హామీలను ఇచ్చి కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సారధ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం,ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజావ్యతిరేక,కార్మిక వ్యతిరేక విధానాలను అవలం బిస్తున్నదని విమర్శిం చారు .అనేక త్యాగాలతో, కార్మిక వర్గ పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్లను తీసుకు వచ్చిందని,కార్మిక వర్గాన్ని బ్రిటిష్ కాలం నాటి దుర్భర పరిస్థితికి నెట్టేస్తున్నదని విమర్శిం చారు.పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్ మరియు నిత్య వసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి, కష్ట జీవులు ఏమీ కొనలేని ఏమీ తినలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన చెందారు.రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన టిడిపి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలుపరచడంలోనూ,రాష్ట్రంలోవున్న అసంఘటి తరంగ కార్మికులందరికీ సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 31వ తేదీ అనగా(శుక్రవారం) స్థానికపీటీఎంరోడ్డు నందుగల ఏఐటియుసి జెండా దిమ్మె వద్ద జరిగే ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవవేడుకలలోకార్మికవర్గంపెద్ద ఎత్తున పాల్గొ ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రం ఏర్పాటు

– పరిశీలించిన మండల స్థాయి అధికారులు




**పెద్దమండ్యం,మేజర్ న్యూస్** : మొంతా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల కేంద్రం పెద్దమండ్యం ఆదర్శ పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ పునరావాస కేంద్రాన్ని తహసిల్దార్ తేజశ్విని,ఎంపీడీవో శ్రీధర్ రావు,ఎస్.ఐ వెంకటేశ్వర్లు పరిశీలిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తు న్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొస్తే తగుచర్యలు చేపడుతామన్నారు.

# వైకాపా యువజన విభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

– డిస్ట్రిక్ట్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహులు నాయుడు

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్సిపి యువజన విభాగాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని వైకాపా యువజన విభాగం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహులు నాయుడు పేర్కొన్నారు.ఇటీవల పార్టీ అధినాయ కత్వం నరసింహులు నాయుడుని డిస్ట్రిక్ట్ యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో మంగళ వారం మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలోస్థానికవైసీపీకార్యాలయంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా నరసింహులు నాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సంక్షేమానికి అహర్నిశలు శ్రమించారని కొనియాడారు.ఆయన సూచనలు,సలహాల మేరకు పనిచేసేపార్టీబలోపేతానికితనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.అంతేకాకుండా వైఎస్ ఆర్సిపి గతంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తామన్నారు.నిస్సార్ అహమద ఆధ్వర్యంలోమదనపల్లి నియోజకవర్గంలో వైసీపీని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తాననిస్పష్టంచేశారు.తననుజిల్లా ఎగ్జిక్యూ టివ్



మెంబరుగా నియమించి నందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదన పల్లె సమన్వ యకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,జన్నే శేషాచలపతి నాయుడు లకు పేరుపేరునాకృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.